ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి
- సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేటసిటీ, డిసెంబర్ 5: మిగ్‌జాం ప్రభావం వల్ల కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలిన ఎస్పీ రాహుల్ హెగ్డే మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. ఈ మేరకు జిల్లా పోలీసు అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించి సేవలందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఏదైనా అత్యవసరమైతే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు సేవలను పొందవచ్చని సూచించారు. ప్రజలు ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారిపై నెమ్మదిగా వెళ్లాలని, అత్యవసరమైతేనే బయటకు రావాలన్నారు. అధిక వర్షాలతో శిథిలావస్థలో ఉన్న నివాసాల్లో ఉండవద్దని, చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు.

పెండింగ్ కేసులను పరిష్కరించాలి : డీఎస్పీ

సూర్యాపేట రూరల్ 5 : పోలీస్‌స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలని డీఎస్పీ నాగభూషణం ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం పట్టణ పరిధిలోని రూరల్ పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ అశోక్‌రెడ్డి, రూరల్ ఎస్ఐ సాయిరాం, ఏఎస్ఐ వెంకన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ నాగభూషణం

నేడు సూర్యాపేట మార్కెట్ యార్డుకు సెలవు

బొడ్రాయిబజార్, డిసెంబర్ 5: మిగ్‌జాం తుఫాన్ కారణంగా రైస్‌మిల్లర్స్, ట్రేడర్స్, కమీషన్‌దారుల కోరిక మేరకు బుధవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు సెలవు ప్రకటించినట్లు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఫసియొద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను ఈ నెల 6న మార్కెట్‌యార్డుకు తీసుకురావద్దన్నారు. ఈ విషయాన్ని రైతులంతా గమనించి మార్కెట్ యార్డు సజావుగా సాగేలా సహకరించాలని కోరారు.

వీఎన్ జీవితం నేటి తరానికి ఆదర్శం

- సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

బొడ్రాయిబజార్, డిసెంబర్ 5 : పేదల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మల్లు వెంకటనర్సింహారెడ్డి(వీఎన్) జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. మంగళవారం సీపీఎం జిల్లా కార్యాలయంలో వీఎన్ 19వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణలో జాగీర్‌దారులకు, దొరలకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటంలో వీఎన్ కీలక పాత్ర పోషించారన్నారు. జిల్లా కార్యదర్శి నాగార్జున్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, యాదగిరిరావు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : సాధువెల్లిలో పుణ్యాహవచనం నిర్వహిస్తున్న పురోహితులు

సాధువెల్లిలో మార్కండేయ విగ్రహ ప్రతిష్ఠ

యాదగిరిగుట్ట, డిసెంబర్ 5 : మండలంలోని సాధువెల్లి గ్రామంలో మార్కండేయ స్వామి, శివలింగ, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, నందీశ్వర, నవగ్రహ, ధ్వజస్తంభ, బలిపీఠ, శిఖర కలశ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం సుప్రభాత సేవ, వేద పారాయణం, గ్రామదేవతా ఆహ్వానం, కలశతీర్థం, యాగశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్యాహవచనం నిర్వహించారు. అనంతరం అఖండ స్థాపన, రుత్విక వరుణం, దీక్షాధారణ, సర్వతోభద్ర వాస్తు, నవగ్రహ, దిక్పాలక యోగిని, క్షేత్రపాలక, దేవతకలశ స్థాపనలు, అర్చనలు నిర్వహించారు. అగ్నిప్రతిష్ఠ, కుండ సంస్కారాలు, నైవేద్యం, మంత్రపుష్పం నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ గావించారు. సాయంత్రం మండల పునఃపూజలు, గణపతి హోమం, జలాదివాసం, నైవేద్యం, మంత్రపుష్పం చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలి మార్కండేయ ఆలయ కమిటీ సభ్యులు బేతి బాలరాజు, బేతి గోపాల్, కటకం ప్రభాకర్, బేతి విశ్వనాథం, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్యపడొద్దు

- ఆర్టీఏ జిల్లా సభ్యుడు కృష్ణ

ఆలేరు, డిసెంబర్ 5 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి చెందినంత మాత్రాన పార్టీ కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేయాలని జిల్లా ఆర్టీఏ సభ్యుడు పంతం కృష్ణ సూచించారు. మంగళవారం ఆలేరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి మనందరికీ ఎల్లవేళ్లా అందుబాటులో ఉంటారని తెలిపారు. సమావేశంలో జూకంటి వెంకట్, పూల శ్రవణ్, టింకూ, మహబూబ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పంతం కృష్ణ

రైతులు భూసార పరీక్షలు చేయించాలి

శారాజీపేటలో రైతులకు అవగాహన కల్పిస్తున్న మృత్తికా శాస్త్రవేత్తలు సుకృత్‌కుమార్, శంకరయ్య

ఆలేరు రూరల్, డిసెంబర్ 5 : ప్రపంచ మృత్తికా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని శారాజీపేట రైతువేదికలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మృత్తికా శాస్త్రవేత్తలు సుకృత్‌కుమార్, శంకరయ్య రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు పంట మార్పిడితోపాటు పంట వేసే ముందు పశువుల పేడ, గొర్ల పెంట వాడాలన్నారు. భూసార పరీక్షలు చేయించి వాటి ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ వెంకటేశ్వర్ రావు, సర్పంచ్ బండ పద్మాపర్వతాలు, ఏఓ దీప్తి, ఏఈఓలు నాగార్జున, శివకుమార్, రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ కృష్ణ

చెస్ పోటీలను పారదర్శకంగా నిర్వహించాలి

- బొమ్మలరామారం మండల విద్యాధికారి కృష్ణ

బొమ్మలరామారం, డిసెంబర్ 5 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలో నిర్వహిస్తున్న చెస్ పోటీలను పారదర్శకంగా నిర్వహించాలని మండల విద్యాధికారి కృష్ణ సూచించారు. మల్యాల గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో మంగళవారం జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చెస్ పోటీల్లో అండర్-14, అండర్-17 బాలబాలికలు పాల్గొనవచ్చని తెలిపారు. క్రీడాకారులు ఉదయం 10 గంటల లోపు మోడల్ స్కూల్‌కు వచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎస్‌జీఎఫ్ మండల ఇన్‌చార్జి నర్సింహ, పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు పాండునాయక్, కృష్ణారెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.

వైద్య సేవలు అభినందనీయం

గొలనుకొండ వైద్య శిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ లక్ష్మి

ఆలేరు రూరల్, డిసెంబర్ 5 : మల్లారెడ్డి నారాయణ వైద్య సేవలు అభినందనీయమని సర్పంచ్ బైరపాక లక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని గొలనుకొండలో మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 200 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు పూజిత, రవీనా, నర్సింగ్ సిబ్బంది రిజ్వానా, జాగృతి, ఆర్గనైజర్లు వెంకట్, దేవదాసు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జీహెచ్ఎం వరలక్ష్మి

యూడైస్‌లో పాఠశాల వివరాలు నమోదు చేయాలి : జీహెచ్ఎం

బొమ్మలరామారం, డిసెంబర్ 5 : యూడైస్‌లో పాఠశాల వివరాలు నమోదు చేయాలని బొమ్మలరామారం కాంప్లెక్స్ జీహెచ్ఎం వరలక్ష్మి సూచించారు. మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆమె ఆధ్వర్యంలో యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్‌లో పాఠశాల వివరాలు ఎలా నమోదు చేయాలనే అంశంపై ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాలల్లోని మౌలిక వసతుల సమాచారంతోపాటు పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ వివరాల ఆధారంగానే ప్రభుత్వం బడ్జెట్ కేటాయిస్తుందని తెలిపారు. విద్యార్థుల నమోదులో రిజిస్టర్‌కు, ఆన్‌లైన్‌కు మధ్య వ్యత్యాసం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు, సీఆర్పీ శ్రీహరి పాల్గొన్నారు.

బ్యూటీషియన్ కోర్సుకు దరఖాస్తులు

భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 5 : మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో బ్యూటీషియన్ కోర్సులో చేరేందుకు అర్హులైన యువతుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ సాయిలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు నెలల పాటు కొనసాగే కోర్సులో చేరేందుకు పదో తరగతి ఉత్తీర్ణులైన యువతులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు ఒరిజినల్, జిరాక్స్ ధ్రువపత్రాలు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డుతో ఈ నెల 11న ఉదయం 10 గంటలకు రామానంద సంస్థలో నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరవ్వాలని సూచించారు. విద్యార్థులకు హాస్టల్ వసతి కోసం నెలకు రూ.3వేల ఫీజు ఉంటుందని తెలిపారు. వివరాలకు 9133908000, 9133908111 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
COMMERCIAL PLOT MAIN ROAD 12X60 PEDDAVOORA (HLIYA TO 14 KM) NALGONDA DIST. CON : 9247272429.
NLG-

వధువు కావలెను
అమ్మాయి కావలెను: 1వ అన్ని కులాలు, కోమట్ల అబ్బాయి 35 M.Sc., M.Ed ప్రైవేటు లెక్చరర్ రోజు 700, ఆస్తి 30 లక్షలు, నల్లగొండ. 9121325068.
NLG-

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314356-All

WANTED
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
సల్లగొండ : 9182777626 | సల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | నార్కట్‌పల్లి : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తుంగతుర్తి : 9182777638